జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
ఆదివారం | 22 | జూన్ | 2025 ◆ పేజీలు : 6



# కర్ణాటకలోని కూర్గ్ లో పెట్రోలియం, సహజవాయువు శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం సమావేశంలో ఎంపీ వద్దిరాజు



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కర్ణాటకలోని కొడగు (కూర్గ్)లో పర్యటిస్తున్నారు.పెట్రోలియం, సహజవాయువు శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం సభ్యులు తమ అధ్యయన యాత్రలో భాగంగా శనివారం దేశంలోని

మిగతా 2 లో...



# మానసిక ప్రశాంతతకు.. దివ్య ఔషధం యోగా

- ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి
- లకారం ట్యాంక్ బండ్ వద్ద యోగా దినోత్సవానికి హాజరు
- స్వయంగా యోగాసనాలు వేసి.. ఉత్సాహపరిచిన ఎంపీ

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక మానసిక ప్రశాంతతకు, శారీరక ఉల్లాసానికి, మంచి ఆరోగ్యానికి యోగా.. దివ్య ఔషధం మాదిరిగా పనిచేస్తుందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని.. శనివారం ఉదయం 6:30 గంటలకు ఖమ్మంలోని లకారం ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరయ్యారు. స్వయంగా యోగా ఆసనాలు వేసి అందరినీ ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. యోగా అనేది ఆరోగ్యానికి ఒక క్రమశిక్షణా యుతమైన దినచర్య అని అన్నారు. మన దేశంలో

మిగతా 2 లో...

## బీఆర్ఎస్ పదేళ్ళల్లో చేయనిది...

# కాంగ్రెస్ పదినెలల్లో చేసి చూపింది

**అన్ని వర్గాల సంక్షేమానికి ఇందిరమ్మ ప్రభుత్వం పెద్దపీట**

- పినపాక నియోజకవర్గ పర్యటనలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లల్లో చేయనివి ఇందిరమ్మ ప్రభుత్వం పదినెలల్లో చేసి చూపిందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. పినపాక నియోజకవర్గ పర్యటనలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐటిడిఎ పీఓ రాహుల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ లతో కలిసి గుండాల మండలం జగ్గుతండాలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మామకన్నులో గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. విప్పలగుంపులో పీఆర్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఆళ్లపల్లి మండల కేంద్రంలో కేజీబీవీ నూతన భవనాన్ని ప్రారంభించారు.అనంతరం ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ పేద ప్రజల కలలను సాకారం చేసే దిశగా ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రతీ పేదవాడి సొంతింటి కల సాకారం చేసేందుకు మొదటి విడతలో

మిగతా 2 లో...

## కేజీ 40 గ్రాముల గంజాయి పట్టివేత

**చాకచక్యంగా తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్సై కూచిపూడి జగదీష్**



2 లో...

# 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో యువజన, క్రీడల శాఖ, ఆయుష్ డిపార్ట్మెంట్, ఖమ్మం యోగ ధ్యాన సమైక్య ఆధ్వర్యంలో ఉదయం 7.00 గంటలకు యోగ దినోత్సవం జరుపుకోవటం జరిగినది. ఈ కార్యక్రమునకు ముఖ్య అతిధులుగా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం మేయర్ పూనుకోలు నీరజ, అబ్దుల్ కలాం అవార్డు గ్రహీత ప్రకృతి వైద్యులు డాక్టర్ రామచందర్ రావు, క్రీడల అధికారి తుంబూరు సునీల్ కుమార్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి

మిగతా 2 లో...





## మిరాకిల్ మైండ్స్ పాఠశాలలోయోగ డే సెలబ్రేషన్స్



**సత్తుపల్లి జూన్21(ప్రజా జ్యోతి)**స్థానిక పట్టణంలో సిద్ధారం రోడ్డు లో ఉన్న మిరాకిల్ మైండ్స్ పాఠశాల నందు నేషనల్ యోగ డే సెలబ్రేషన్స్ శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు యోగ పాట, వివిధ భంగిమలలో యోగా సాధన చేసే విధానాలను నేర్పించారు.నేటి కంప్యూటర్ తరానికి విద్యార్థుల మానసిక,శారీరక, ఆరోగ్యాలను పెంపొందించే విధంగా యోగ అనేది తోడ్పడుతుంది యోగాసనాలలో 12 రకాల సూర్య నమస్కార భంగిమలు ,ప్రాణాయామ, పద్మాసనం ,వజ్రాసనం, హలాసనం తడాసనం,భుజంగాసనం, అర్థ చక్రాసనం, త్రికోణాసనం, మయూరాసనం వివిధ రకాలైన ఆసన భంగిమల ద్వారా విద్యార్థులలో ఒత్తిడి నిర్మూలించవచ్చని పాఠశాల ప్రిన్సిపాల్ ఎం రత్నాకర రావు విద్యార్థులకు తెలియజేశారు. యోగాతో మానసిక ఒత్తిడి దూరం అవుతుందని, యోగ చేయటం వలన ఎంతో ఉపయోగం ఉంటుందని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 1200 ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాలు రెండుగా విభజన

- రెవెన్యూ డివిజనల్ అధికారి రాజేంద్ర గౌడ్

**సత్తుపల్లి జూన్21(ప్రజా జ్యోతి)**1200 ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాలను



గుర్తించి రెండు కేంద్రాలుగా ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు పంపామని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, కల్లూరు ఆర్డిఓ రాజేంద్ర గౌడ్ తెలిపారు. శనివారం సత్తుపల్లి తహసిల్దార్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులతో నిర్వహించిన నియోజకవర్గ సమీక్ష సమావేశంలో రాజేంద్ర గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వారి ఆదేశాల ప్రకారం 1200ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాలను సత్తుపల్లి నియోజకవర్గంలో 21 గుర్తించామన్నారు. ఎస్ ఎస్ ఆర్ ఫ్రీ డివిజన్ యాక్టివిటీలో భాగంగా మాస్టర్ ట్రైనర్లు తాసిల్దార్లకు, బీఎల్ఓలకు బిఎల్ ఓ యాప్ వినియోగంపై, తహసిల్దార్లు, బిఎల్ఓ లు నిర్వహించవలసిన బాధ్యతలు గురించి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి, వేంసూరు, కల్లూరు, పెనుబల్లి,తల్లాడ మండలాల తహసిల్దార్లు, ఆర్ ఐ లు,బి ఎల్ ఓలు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కేజీ 40 గ్రాముల గంజాయి పట్టివేత

**తిరుమలాయపాలెం, జూన్ 21, ప్రజా జ్యోతి :** తిరుమలయపాలెం మండల వ్యాప్తంగా చీమ చుట్టుక్కుమన్న శాంతి భద్రతల విషయమై, చాకచక్యంగా వ్యవహరిస్తూ, అక్రమార్కుల గుండెల్లో ఉక్కు పాదం మోపుతున్న తిరుమలాయపాలెం మండల ఎస్సై కూచిపూడి జగదీష్ విషయమై హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు వివరాల్లోకి వెళితే జగదీష్ ఎస్సైగా వచ్చిన దగ్గర నుంచి మండల రూపురేఖలే మారాయని మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో కొక్కిరేణి క్రాస్ రోడ్ తిరుమలాయ పాలెం నందు ఎస్సై కూచిపూడి జగదీష్, సిబ్బంది ప్రసాదు, నాగేశ్వరరావు, మల్లేష్ తో వాహనాల తనిఖీ చేపట్టగా, మోటార్ సైకిల్ పై వస్తున్న ఒక వ్యక్తిని అనుమానస్పదంగా కనిపించడంతో ఆపి చెక్ చేయగా అతని వద్ద ఎండు గంజాయి సుమారు ఒక కేజీ 40గ్రాములు దొరికినది. అతనిని విచారించగా అతని పేరు లూనావత్ ప్రవీణ్ కుమార్, నిక్ నేమ్ లు తాజ్, చింటూ అని చెప్పగా అతని వద్ద ఉన్న ఎండు గంజాయిని స్వాధీనపరచుకోనైనది, అతను ఈ గంజాయిని ఒరిస్సా రాష్ట్రం నుండి మోటార్ సైకిల్ పై మరిపెడకు తీసుకొని వస్తున్నాడు. అతని వద్ద నుండి ఒక కేజీ 40 గ్రాముల ఎండు గంజాయి మరియు హీరో హెచ్ ఎఫ్ డీలక్స్ బైక్, అతని వద్ద ఉన్న మొబైల్ ని స్వాధీన పరుచుకొని వాటిని సీజ్ చేసి అతనిని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టు నందు హాజరు పరచడమైనదని ఎస్సై జగదీష్ తెలియజేశారు.

## బీఆర్ఎస్ పదేళ్ళల్లో చేయనిది...

# కాంగ్రెస్ పదినెలల్లో చేసి చూపింది

మొదటి పేజీ తరువాయి...)
నాలుగున్నర లక్షల ఇళ్లను మంజూరు చేశామన్నారు. ప్రతీ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామన్నారు. దీనిలో భాగంగా పినపాక గిరిజన నియోజకవర్గం కావడంతో 1000 అదనపు ఇందిరమ్మ ఇండ్లను కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు దశలవారీగా ప్రతి సోమవారం నిధులను విడుదల చేయడం జరుగుతుందన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. గత ప్రభుత్వంలో పదేళ్లల్లో రూ. 17 వేల కోట్లు రుణమాఫీ చేయగా, ప్రస్తుత ప్రభుత్వం 10 నెలల్లోనే రూ. 21 వేల కోట్ల రూపాయలను రైతులకు మాఫీ చేసి చూపిందన్నారు. రైతు భరోసా పథకం కింద రైతుల ఖాతాలో వ్యవసాయ యోగ్యమైన ప్రతీ ఎకరాకు నిధులను జమ చేస్తూ వస్తున్నట్లు తెలిపారు. మరో రెండు మూడు రోజుల్లో అర్హుల అందరి ఖాతాల్లో నిధులు జమ అవుతాయని పేర్కొన్నారు. ఉచిత విద్యుత్, రూ. 500 కే గ్యాస్, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలతో పేదల సంక్షేమానికి పెద్దపీట ఇందిరమ్మ ప్రభుత్వం వేస్తుందని అన్నారు. 40 శాతం మెస్ ఛార్జీలు, 200 శాతం కాస్మొటిక్ ఛార్జీలు పెంచడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఏ ఎన్నిక వచ్చినా కాంగ్రెస్ పార్టీ తరుపున నిలబడే అభ్యర్థులను దీవించాలని స్థానిక ప్రజలను కోరారు.

## మానసిక ప్రశాంతతకు.. దివ్య ఔషధం యోగా



(మొదటి పేజీ తరువాయి...)
ఆరంభమై..ఇటీవల కాలంలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభిస్తోందని తెలిపారు. మహిళలు సైతం ప్రత్యేక శ్రద్ధతో యోగా తరగతులు నిర్వహిస్తుండడాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో యోగా క్లాసుల నిర్వాహకులు శ్రీలత, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మహిళా నాయకురాలు చల్లా ప్రతిభారెడ్డి, కార్పొరేటర్లు, టీపీసీ మెంబర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కర్ణాటకలోని కూర్గ్ లో పెట్రోలియం, సహజవాయువు శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం సమావేశంలో ఎంపీ వద్దిరాజు

(మొదటి పేజీ తరువాయి...)
ప్రముఖ పర్యాటక ప్రాంతాలలో ఒకటైన కూర్గ్ చేరుకున్నారు.స్థాయి సంఘం నాలుగు రోజుల అధ్యయన యాత్ర కర్ణాటకలోని మంగళూరులో శుక్రవారం ప్రారంభమైన విషయం తెలిసింది.కూర్గ్ చేరుకున్న సంఘం సభ్యులు ఛైర్మన్ సునీల్ తర్కరే అధ్యక్షతన మెడికెరి (మెరికర) పట్టణంలో సమావేశమయ్యారు.ఆయిల్, గ్యాస్ ఉత్పత్తులను వినియోగదారులకు మరింత అందుబాటులోకి తీసుకెళ్లి నాణ్యమైన, మెరుగైన సేవలందించే అంశాలపై సమావేశంలో చర్చించారు.నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ, ఎలాంటి కల్తీ కి తావు లేకుండా,ప్రమాదాలకు చోటివ్వకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా..ప్రమాదాల నివారణకు వినియోగదారులలో మరింత అవగాహన పెంపొందించాల్సిందిగా ఎంపీ వద్దిరాజు సమావేశంలో పలు సలహాలిచ్చారు.ఈ సమావేశంలో స్థాయీ సంఘం సభ్యులతో పాటు హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్,భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, ఆయిల్ ఇండియా లిమిటెడ్, ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పోరేషన్,ఇంజనీర్స్ ఇండియా లిమిటెడ్, గ్యాస్ అథారిటీ ఇండియా లిమిటెడ్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ తదితర చమురు సంస్థలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

(మొదటి పేజీ తరువాయి...)
బి కళావతి భాయి, ఆయుష్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ పద్మావతి, డాక్టర్ కనక మహాలక్ష్మి, యోగ ధ్యాన సమైక్య కన్వీనర్ వంజాకు లక్ష్మి నారాయణ రావు, అడ్వకేట్, కో కన్వీనర్ కాసిని ఆనంద ప్రసాద్, యోగ సెంటర్ నిర్వాహకులు బాలరాజు శర్మ,శ్రీనివాస్ రెడ్డి, కోదండరావు, వరలక్ష్మి, ఆలస్యం సీతయ్య, సంధ్య, సమత, శైలజ, శ్రీనివాస్ రావు, రాజేంద్ర ప్రసాద్,వెంకట్, వెంకట్రాములు, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించటం జరిగినది. అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ అందరూ ప్రతిరోజూ యోగ చేసి శారీరకం గా మానసికం గా దృడంగా ఉండాలని అప్పుడే ఆరోగ్య ఖమ్మం తయారవుతుందని తెలిపినారు, డాక్టర్ రామచందర్ రావు మాట్లాడుతూ బాటనీ,కెమిస్ట్రీ, ఫిజిక్స్ సైన్స్ ఎలాగో 2500 పురాతన సం.ల క్రిందటే యోగ అనే హెల్త్ సైన్స్ ను కనిపెట్టి భారత జాతి సంస్కృతిని చాటి చెప్పిందని 580 ఉపగ్రహాలను పంపగలిగే స్థాయికి వెళ్ళి ప్రపంచం లోనే 3వ స్థానంలో ఉన్నటువంటి మన శ్రీహరి కోట ఉపగ్రహ కేంద్రం లాంటి అద్భుతం కంటే అంతకుమించి అద్భుతం ఈ యోగ అని చాటి చెప్పటం జరిగిందని తెలియచేసారు. సుమారు 800 మంది ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయటం జరిగినది. తదుపరి అడిషనల్ కలెక్టర్ శ్రీ శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ రామచందర్ రావు, తుంబూరు సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో గార్డెన్ లో మొక్కలు నాటడం జరిగినది.





# అటవీశాఖ కార్యాలయంలో రక్తదానం




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జాతి :** శనివారం ఉదయం 10 గంటలకు ఖమ్మం నగరం లోని అటవీశాఖ కార్యాలయంలోఐ.ఎఫ్.ఎస్. సిద్ధార్త విక్రంసింగ్ ఆధ్వర్యంలో 'ఫారెస్ట్ లాస్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ' కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. బి. కళావతి బాయి ముఖ్య అతిధిగా పాల్గొని రక్తదాతలను ప్రత్యేకంగా అభినందించారు.ప్రపంచంలో ప్రతి దానికి ప్రత్యమ్నాయం వుంది ఒక్క రక్తానికి తప్ప. మనిషి బ్రతకడానికి ప్రాణవాయువు (ఆక్సిజన్) ఎంత అవసరమో రక్తం కూడా అంతే అవసరం. రక్తం, శరీరంలోని ప్రతి కణంతో అనుక్షణం అనుసంధానమై ఉండే కీలక ద్రవం. జీవులన్నీ రక్తం మీదనే ఆధారపడి జీవిస్తాయి. శరీరంలోని అన్ని అవయవాలకు ప్రాణవాయువుతో సహా అవసరమైన పోషకాలను రవాణా చేయటంలో ప్రధాన పాత్ర వహిస్తుంది. మన శరీరంలో నాలుగున్నర నుంచి ఐదున్నర లీటర్ల వరకు రక్తం ఉంటుంది. ఇది శరీర సాధారణ బరువులో 7 శాతం.ప్రమాదాలకు గురైన వారికి, నెలలు నిండకుండా పుట్టిన పిల్లలకు, సర్జరీలు చేయించుకునే వాళ్లకు, రక్తహీనత సమస్య వున్న వాళ్లకు రక్తం ఎక్కించవలసి వుంటుంది.మనిషి శరీరంలో మాత్రమే రక్తం ఉత్పన్నం అవుతుంది. ఆరోగ్యవంతులైన వ్యక్తులు 18-65 ఏళ్ల వయసువారు ఎవరైనా, ఎప్పుడైనా రక్తాన్నిదానం చేయవచ్చు.రక్తదానం చేసే రక్తదాతలకు మంచి శరీర సామర్థ్యం కలిగి 45 కిలోల కన్నా ఎక్కువ బరువు వుండాలి.మనిషి సాటి మనిషికి ఇచ్చే వెలకట్టలేని బహుమతి రక్తం. దానివల్ల ప్రాణాలనే నిలబెట్టవచ్చు. ఒక్కరి ప్రాణమే కాదు, దాన్ని ఎర్రరక్తకణాలు, ప్లాస్మా తదితర భాగాలుగా విడగొట్టడం ద్వారా ఒక యూనిట్ రక్తంతో ముగ్గురి ప్రాణాలు కాపాడవచ్చు. రక్తాన్ని మనం కృత్రిమంగా తయారుచేయలేము. ఎట్టి పరిస్థితుల్లోనూ మనుషులు స్వచ్ఛందంగా వారి శరీరం నుంచి దానం చేయవలసిందే. ఒక వ్యక్తి తన జీవిత కాలం మొత్తం దాదాపు 168 సార్లు రక్తదానం చేయవచ్చు. సాధారణంగా, ఒక యూనిట్ రక్తాన్ని దానం చేసినప్పుడు, అది శరీరంపై ఎటువంటి ప్రభావాన్ని చూపదు. దీనివల్ల బలహీనంగా కూడా అనిపించదు. ఒక యూనిట్ రక్తాన్ని (సుమారు 300-350 మి.లీ) ఒకేసారి ఇవ్వవచ్చు. మానవ శరీరానికి చాలా సామర్థ్యం ఉంది. ఒక యూనిట్ రక్తాన్ని దానం చేస్తే రెండు రోజుల్లో మన శరీరంలో మళ్లీ తయారవుతుంది.తలసేమియా వ్యాధి గ్రస్తులకు నెలలో కనీసం రెండుసార్లైనా రక్తం ఎక్కించవలసి ఉంటుంది కాబట్టి మీరు చేస్తున్న ఈ రక్తదానం అత్యంత విలువైనది. చాలా స్ఫూర్తి దాయకమైనది కాబట్టి మీ అందర్నీ ప్రత్యేకంగా అభినందిస్తున్నాను, అలాగే ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన అటవీశాఖ వారికి, ఐ.ఎఫ్. ఎస్. సిద్ధార్థ విక్రమ్ సింగ్ కి, రిటైర్డ్ డి.ఎఫ్.ఓ హరిప్రసాద్ కి, రుదిరా బ్లడ్ బ్యాంక్ వారికి, శనివారం స్వచ్ఛందంగా రక్తదానం చేస్తున్నవారికి కృతజ్ఞతలు,అభినందనలు అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి. కళావతి బాయి తెలిపారు.కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డా. వెంకటరమణ, డా. చందు నాయక్ రిటైర్డ్ డి.ఎఫ్.ఓ.హరిప్రసాద్, డా.నారాయణమూ పాల్గొన్నారు.

## రైతుల ఖాతాల్లో 347 కోట్ల 18 లక్షల రైతు భరోసా నిధులు జమ

- **జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక రైతుల ఖాతాల్లో శుక్రవారం వరకు 347 కోట్ల 18 లక్షల రైతు భరోసా నిధులు జమ చేసామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో 3 లక్షల 53 వేల 794 మంది రైతుల ఖాతాల్లో మొత్తం 436 కోట్ల 84 లక్షల 65 వేల 365 రూపాయలు జమ చేయాల్సి ఉండగా, శుక్రవారం వరకు 3 లక్షల 20 వేల 105 మంది రైతులకు 347 కోట్ల 18 లక్షల 42 వేల 96 రూపాయలను రైతు భరోసా వానాకాలం-2025 క్రింద రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వ్యవసాయ అధికారి పేర్కొన్నారు.

## షేక్.అబ్బాస్ మృతదేహానికి నివాళులు

- **కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** శనివారం ఖమ్మం నగర పరిధిలోని గట్టయ్య సెంటర్ కి చెందిన షేక్.అబ్బాస్ అనారోగ్య కారణాలతో ఖమ్మం లోని ప్రైవేట్ ఆస్పత్రి నందు చికిత్స పొందుతూ మృతిచెందారు. కాగా విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్ వారి స్వగృహం గట్టయ్య సెంటర్ నందు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘన నివాళులర్పించి ఆత్మకి శాంతి కలగాలని భగవంతునికి ప్రార్థించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచి స్నేహితుడిని కోల్పోయానని బాధాతప్త హృదయంతో గడిపిన జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు మహమ్మద్. ముస్తఫా, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు శివ,రమేష్,నవీన్ పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యం కోసం యోగా అవసరం



**నేలకొండపల్లి, జూన్ 21 ప్రజా జ్యోతి :** సంపూర్ణ ఆరోగ్యం కోసం యోగా అవసరమని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు సూచించారు. మండలం లోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలో యోగా డే ను శనివారం నిర్వహించారు. విద్యార్థులు యోగా ఆసనాలు చేసి చూపించారు.ఆయన మాట్లాడారు... యోగా అనేది ఖర్చు లేని మందు అని అన్నారు. ఇది మానసిక వికాసానికి దోహదపడుతుందని అన్నారు. శరీరం, మనస్సు మధ్య సమతుల్య సాధన కు యోగా అద్భుతంగా తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. పలు చోట్ల జరిగిన యోగా కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యం.యర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్పొరేషన్ పలు ప్రాంతాల్లో మరమ్మతులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ నుండి ఐటీ హబ్ వరకు ఉన్న డివైడర్లులో కేబుల్ ప్రాబ్లం వల్ల లైట్లు వెలగకపోవడం గమనించిన మున్సిపల్ అధికారులు ఆ కేబుల్ ని మార్చడం జరిగినది.ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని,సెంటర్ , కాలవద్దు బ్రిడ్జి, గాంధీ చౌక్ కమర్షియల్ ఏరియా లో రోడ్డు పక్కన, డివైడర్ పక్కన ఏరియాలో జటాయు వాహనం ద్వారా చెత్తను శుభ్రం చేయడం జరిగింది.ఆర్టికల్చర్ ఆఫీసర్ రాధిక ఏ ఈ కుమారస్వామి గొల్లగూడెం నర్సరీని సందర్శించి అక్కడ మొక్కలు ఎలా పెంచుతున్నారు మొక్కల సంరక్షణ ఎలా చేపడుతున్నారనేది పరిశీలించారు.రైల్వే స్టేషన్ రోడ్ లో డ్రైనేజీ నిర్మాణం జరుగుతుంది నిర్మాణం ఎలా చేస్తున్నారు అనేది ఈ ఈ కృష్ణలాల్ పరిశీలించారు.ఎనిమిదో డివిజన్లో సిసి రోడ్డు నిర్మాణం అవుతున్న పనులను డిప్యూటీ ఈ ఈ పరిశీలించారు.బల్లేపల్లి నుండి బాలపేట వెళ్లే దారి లో డ్రైవ్ వర్క్ పనులు జరుగుతున్నది.మల్లెమడుగు స్కూల్లో గ్రావెల్ బిల్డింగ్ వర్క్ ని డిప్యూటీ ఈఈ పరిశీలించారు.

## ఎస్ఎఫ్ఐ 18 వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

- **ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పి సుధాకర్**
- **జెండా ఆవిష్కరించిన పాలేరు డివిజన్ ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు గాదె వరుణ్ కుమార్**




**తిరుమలాయపాలెం, జూన్ 21, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ 18 వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని శనివారం విస్తృత ప్రచారం నిర్వహించిన ఎస్ఎఫ్ఐ నాయకులు వివరాల్లోకి వెళ్తే కేరళ రాష్ట్రంలోని కోజికోడ్ లో జరగబోయే ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ తిరుమలాయపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జెండా ఆవిష్కరించిన ఎస్ఎఫ్ఐ పాలేరు డివిజన్ అధ్యక్షుడు గాదె వరుణ్ కుమార్. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పి సుధాకర్ మాట్లాడుతూ, ఎస్ఎఫ్ఐ 18వ ఆల్ ఇండియా మహాసభలు జూన్ 27 నుండి 30 వరకు కేరళలోని కోజికోడ్‌లో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. వివిధ రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరు కావడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సభలు విద్యార్థి ఉద్యమంలో ఒక మైలురాయిగా నిలుస్తాయి అన్నారు. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం సిద్ధాంతాలను బలోపేతం చేయడానికి పునరుద్ఘాటిస్తుంది ఈ మహాసభ అన్నారు, అదేవిధంగా అధికారంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం విద్యారంగంలో మతతత్వం తీసుకొచ్చి విద్యా వ్యవస్థను కార్పొరేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఈ మహాసభలో భవిష్యత్ పోరాటాలకు, కర్తవ్యాలకు నాంది పలుకుతుంది అని అన్నారు విద్యార్థులు, యువత, ప్రజలను ఏకం చేస్తూ, విద్యా సంస్కరణలు, సామాజిక న్యాయం, దేశంలోని సమకాలీన సమస్యలపై చర్చించే వేదికగా ఉపయోగపడుతుంది. మహాసభలో జరిగే చర్చలు జాతీయ విద్యా విధానం 2019, ఫీజుల పెంపు, ఐఐటీలలో రిజర్వేషన్ సీట్ల కొరత, ఇతర కీలక అంశాలపై దృష్టి సారిస్తాయి. అలాగే, ఈ సమావేశం విద్యార్థి ఉద్యమం యొక్క భవిష్యత్తు దిశానిర్దేశానికి రూపొందించడానికి వేదికగా ఉంటుంది. ఎస్ఎఫ్ఐ దేశవ్యా ప్తంగా ఉన్న విద్యార్థులు, యువత ఈ చారిత్రాత్మక సమావేశంలో భాగం కావాలని, సామాజిక మార్పు కోసం కలిసి పనిచేయాలని కోరుతోంది అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, నవీన్, మధు, గౌతమ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మిస్టు కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**సత్తుపల్లి జూన్21(ప్రజా జ్యోతి)** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం నాడు స్థానిక మదర్ తెరిసా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో మరియు మదర్ తెరిసా ఫార్మసీ కళాశాలలో మిస్టు ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో పట్టణం లోని శ్రీ రామకృష్ణ యోగ సమితి నుండి విశిష్ట అతిథిగా విచ్చేసిన యోగా గురువు శ్రీ చల్లగుండ్ల అప్పారావు అధ్యక్షతన విద్యార్థులకు, అధ్యాపకులకు యోగా శిక్షణ తరగతులను నిర్వహించి నట్లుకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరికృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరీసా విద్యాసంస్థలలో వివిధ విభాగాలలో విద్యనభ్యసిస్తున్న సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు చల్లగుండ్ల అప్పారావు మాట్లాడుతూ యోగా సాధన ద్వారా శారీరక,మానసిక శక్తిని పెంపొందించుకోవచ్చు అన్నారు. యోగా సాధన చేసే వారిలో ఊపిరితిత్తుల సామర్థ్యం పెరిగి ప్రాణ శక్తి శరీరంలో అన్ని కణాలకు విస్తరించి తద్వారా శరీరం చైతన్యవంతమవుతుంది. అదేవిధంగా ఎముకల దృఢత్వం పెరిగి కీళ్ల నొప్పుల బారిన పడకుండా శరీరాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. యోగా సాధన ద్వారా శారీరక, మానసిక అలసట దరిచేరదు. యోగా సాధన కేవలం వ్యక్తిగత ప్రయోజనం మాత్రమే కాకుండా మన భారతీయ సనాతన ధర్మాలు అయినా త్యాగం సేవా గుణంను కూడా పెంపొందించుకోవచ్చు అన్నారు. అనంతరం ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు యోగాసనాలను నేర్పించడం జరిగింది.యోగా గురువు చల్లగుం డ్ల అప్పారావు ఐ.క్యు.యే.సి. కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. వి. రామచంద్ర రావు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చల్లా శ్రీనివాస్ రెడ్డి, ఫార్మసీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కుమార్ రాజా జయవరపు,ఫార్మసీ కళాశాల ఐ.క్యు.ఎ.సి. కోఆర్డినేటర్ డాక్టర్ దాసరి ప్రవీణ్ కుమార్ ఎన్. ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ కె. రామకృష్ణారెడ్డి వివిధ విభాగాలు అధిపతులు, అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.



# గంగారం సెంటర్లో పబ్లిక్ టాయిలెట్ నిర్మించాలి



**సత్తుపల్లి జూన్21(ప్రజా జ్యోతి)**నిత్యం రద్దీగా ఉండే గంగారం సెంటర్ లో టాయిలెట్ లేకపోవడం గంగారం పాఠశాలకు వెళ్లే పిల్లలు, ఆడపిల్లలు, ఇంజనీరింగ్ కాలేజీ ఆడపిల్లలు,ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని,ఆడపిల్లల సమస్య దృష్టిలో పెట్టుకొని అధికారులు, ప్రజా ప్రతినిధు లు వెంటనే స్పందించి బస్సు షెల్టర్ పక్కనే టాయిలెట్ రూములు నిర్మించాలని ఎస్సీ,ఎస్టీ పరిరక్షణ డెవలప్మెంట్ సొసైటీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీరామ వెంకటేశ్వరావు విజ్ఞప్తి చేశారు. గంగారం రింగ్ సెంటర్ నుండి రోజుకు వేల మంది ప్రయాణికులు ప్రయాణం చేస్తున్నారని, ప్రయాణికులకు గ్రామ దాత నిర్మించిన ఒక బస్సు షెల్టర్ తప్ప ఏమీ లేవని, టాయిలెట్స్ నిర్మిస్తే గ్రామానికి, ప్రయాణికులకు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామస్తులు వందనపు భాస్కరరావు, డాక్టర్ జనార్దన్ బాబు, సుగ్గుల బాబురావు,కర్నాటి వెంకట్రావు,కాకర్ల మాణిక్యాలరావు,ఉకె కన్నారావు ఆవేదన వ్యక్తం చేశారు.

# రైతుకు మేలు జరిగేలా చూడండి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**స్థానిక మార్కెట్కు వచ్చిన రైతులకు మేలు జరిగేలా వ్యాపారులు, అధికారులు చూడాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ కోరారు. శనివారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో జరిగిన వ్యాపారులు, రైతు సంఘాలు, అధికారలు సమన్వయ –సమావేశంలో రమేష్ మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించడానికి వచ్చిన రైతుల పట్ల సానుకూల ధోరణి అవలంభించాలన్నారు. రైతులు –పండించిన పంటలను సకాలంలో కొనుగోలు చేయడంతో పాటు కాటాలు, ఎగుమతుల విషయంలో సత్వర నిర్ణయం తీసుకోవా లన్నారు. పెట్టుబడులు పెరిగి –రైతులు తీవ్రంగా నష్టపోతున్న సమయంలో గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రయత్నం జరగాలని ఆయన తెలిపారు. మార్కెట్కు సంబంధించి రైతులపై ఎటువంటి భారం పడకుండా చర్యలు తీసుకోవాలని రమేష్ సూచించారు. సమావేశంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, వైస్ ఛైర్మన్ రమేష్, –మార్కెట్ కమిటీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి, వివిధ రైతు సంఘాల నాయకులతో పాటు ఏఐటియుసి నాయకులు గాదె లక్ష్మి నారాయణ, మేకల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# యోగాతోనే చిన్నారులలో మేధో వికాసం

- ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్యారాణి.



**కల్లూరు జూన్21(ప్రజా జ్యోతి)** యోగాతోనే అంగన్వాడి చిన్నారులలో మేదో వికాసం కలుగుతుందని ఐసిడిఎస్ కల్లూరు సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి అన్నారు.శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కల్లూరు 11 అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన యోగ దినోత్సవ వేడుకల్లో సంధ్యా రాణి మాట్లాడుతూ బాల్యం నుంచే క్రమశిక్షణ, సేవా గుణం కలిగి ఉంటుంది అన్నారు. ప్రతిరోజు యోగా చేయడం వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి అని ,చిన్న వయసు నుంచి ఉదయాన్నే లేచి యోగా చేయడం వలన పిల్లల్లో మానసిక ఉల్లాసం కలుగుతుందనీ, రోజంతా చురుకుగా ఉంటారని జ్ఞాపక శక్తి పెరుగుతుందని, ఒత్తిడిని జయిస్తారని, మెదడు చురుకుగా పనిచేస్తుంద న్నారు. మానసిక,శారీరక రుగ్మతల నుంచి ఉపశమనం కలుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి టీచర్ శ్రీలక్ష్మి, ఆయా రవీంద్ర పద్మ కుమా రి, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా రవాణా రంగం ఆర్టీసీ పరిరక్షణ కార్మిక చట్టాల రక్షణ కోసం పోరాటాలకు సిద్ధం కండి

- జులై 9 న జరిగే జాతీయ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి
- ఆర్టీసీ ఎస్ డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర 4వ మహాసభలో ఎఐఆర్ టిడబ్ల్యుఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య పిలుపు.




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

స్థానిక ప్రజా రవాణా రంగాన్ని,కార్మిక చట్టాలను కాపాడుకోవడం కోసం ప్రజా ఉద్యమం రూపకల్పన చేసే విధంగా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్( సిఐటియు అనుబంధం) రాష్ట్ర నాలుగవ మహాసభ లలో చర్చలు జరగాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను నిరసి స్తూ,కార్మిక సమస్యలను పరిష్కరించే కార్యక్రమాలకు సంబంధించిన తీర్మానాలు మహాసభలో ఆమోదం పొందాలని తెలంగాణ ఆర్టీసీ కార్మిక వర్గానికి మహాసభలు ఐక్యపోరాటాల సందేశం అందించాలని అఖిల భారత రోడ్డు రవాణా కార్మికుల సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మయ్య పిలుపునిచ్చారు.శనివారం ఉదయం ఖమ్మం లోని నేపాల్ దేవ్ భట్టాచార్య నగర్,యర్రా శ్రీకాంత్ ప్రాంగణం (ఐఎంఏ హాల్ )లో వీరాంజనేయులు అధ్యక్షతన ప్రారంభమైన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాలుగవ మహాసభలో ఆర్.లక్ష్మయ్య ప్రధాన వక్తగా పాల్గొన్నారు.మహాసభల ప్రారంభ సూచికంగా రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు అరుణారుణ పతాకాన్ని ఆవిష్కరించారు.ప్రతినిధులందరూ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు.అనంతరం ఏర్పాటైన ప్రారంభసభలో ఎస్ డబ్ల్యు ఎఫ్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం లింగమూర్తి అతిథులను వేదికపై ఆహ్వానించారు. మహాసభలో నేపాల్ దేవ్ భట్టాచార్య, యర్రా శ్రీకాంత్ ల చిత్రపటాలకు పూలమాలలు వేసినివాళులర్పించారు. అనంతరం ప్రధానవక్త లక్ష్మయ్య మాట్లాడుతూ,2019 మోటారు వాహనాల చట్టం సవరణలతో కేంద్ర ప్రభుత్వం దుర్మార్గంగా దేశంలో ఉన్న ఆర్టీసీలకు సమాధి కట్టే సవరణలు చేసిందని ఆరోపించారు.అక్రమ రవాణాను సక్రమ రవాణాగా చేసే విధానాలు అవలంభిస్తోందని దుయ్యబట్టారు.ఎలక్ట్రికల్ బస్సుల పేరుతో ప్రవేట్ పరేటర్లను,అగ్రిగ్రేటెడ్ ట్రాన్స్ పోర్ట్ పాలసీ పేరుతో బర్,ఓలా లాంటి సంస్థలతో పాటు,బహుళ జాతి రవాణా సంస్థలు కూడా భారత రవాణా రంగంలో చొరబడ్డాయన్నారు.కేంద్ర ప్రభుత్వ విధానాలను అర్థం చేసుకోవాలని,ఆ విధానాలు మన రవాణా రంగానికి ఏ విధంగా నష్టం చేస్తున్నాయో ఆలోచించాలని,ఏ రాజకీయ విధానాలు కార్మిక వర్గానికి నష్టదాయకంగా ఉన్నాయో,ఏ రాజకీయ విధానాలు కార్మిక వర్గానికి అండగా ఉంటున్నాయో తెలుసుకోవాలన్నారు. భారతదేశంలో రైతు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం విజయం సాధించినట్లుగా, భారత కార్మిక వర్గం కూడా తమకు నష్టదాయకమైన లేబర్ కోడ్ లను రద్దు చేసేంతవరకూ కార్మిక కర్షక మైత్రితో సమరశీల పోరాటాలు నిర్వహించాలని జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో ఆర్టీసీ కార్మిక వర్గం మొత్తం పాల్గొనే విధంగా మహాసభలో పాల్గొన్న ప్రతినిధులందరూ కార్మిక వర్గాన్ని చైతన్యం చేయాలని ఖమ్మం లో జరుగుతున్న ఎస్ డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర నాలుగవ మహాసభలు జయప్రదం కావాలని ఆయన ఆకాంక్షించారు.ఆర్టీసీలో కార్మిక సంఘాలపై ఆంక్షలకు వ్యతిరేకంగా, కార్మిక చట్టాల రక్షణను,లేబర్ కోడ్ ల రద్దు,విద్యుత్ బస్సుల విధానంలో మార్పు కోరుతూ 2025 జూలై 9న సమ్మెను జయప్రదం చేద్దాం తీర్మానం ప్రవేశపెట్టిన వీ.ఎస్.రావు.స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాలుగవ మహాసభల ప్రారంభ సందర్భంగా సౌహార్థ సందేశం అందించడానికి ఆర్టీసీ లోని తెలంగాణ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అశ్వద్ధామ రెడ్డి,ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పాటి అప్పారావు,తెలంగాణ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు థామస్ రెడ్డి,స్టాప్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్ టియుసి అనుబంధం) రాష్ట్ర కార్యదర్శి బత్తినేని హనుమంతరావు లు పాల్గొన్నారు. మహాసభలో సౌహార్ధ సందేశం అందించడానికి విచ్చేసిన అతిధులను పుష్పగుచ్చాలు,జ్ఞాపికలు ఇచ్చి అభినందించారు. మహాసభలో కార్మిక సంఘాలపై ఆంక్షలకు వ్యతిరేకంగా, కార్మిక చట్టాల రక్షణ,లేబర్ కోడ్ ల రద్దు,విద్యుత్ బస్సుల విధానములో మార్పులు కోరుతూ 2025 జూలై 9న జాతీయ కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను ఆర్టీసీ లోని అన్ని కార్మిక సంఘాలు మద్దతు ఇచ్చి ఆర్టీసీలోని కార్మికులందరూ సమ్మెలో పాల్గొనే విధంగా జయప్రదం చేద్దామంటూ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వి.ఎస్. రావు మహాసభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.వి.ఎస్ రావు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ తెలంగాణ మజ్దూర్ యూనియన్ ప్రధా న కార్యదర్శి అశ్వద్ధామ రెడ్డి మాట్లాడుతూ మనందరి సమస్యల పరిష్కారం కోసం ఐక్యం కావాల్సిన అవసరం ఉందన్నారు.పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజా రవాణా రంగం అభివృద్ధిలో వెనుక పడ్డామని, రాష్ట్రంలో దాదాపు 500 గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యమే లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అత్యంత నిర్బంధం మధ్య 55 రోజుల సమ్మె పోరాటం చేశామని, ఈనాడు ఉన్న ప్రభుత్వం కూడా ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను కూడా పరిష్కరించడం లేదన్నారు.అందరం కలిసి గరిష్ట ఐక్యతను ప్రదర్శిద్దాం పోరాడి విజయాలు సాధిద్దామని పేర్కొన్నారు.ఎంప్లాయిస్ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి పాటి అప్పారావు తీర్మానాన్ని బలపరుస్తూ కార్మిక వర్గ ప్రయోజనాలే ఏకైక లక్ష్యంగా విశాల ఐక్యతతో ముందుకు సాగుదామన్నారు. ఎస్డబ్ల్యుఎఫ్ మహాసభలు కార్మిక వర్గ ఐక్యతకు ప్రేరణగా నిలవాలని,జులై 9వ తారీఖున జరిగే సార్వత్రిక సమ్మెలో సంపూర్ణంగా పాల్గొంటామని తెలిపారు. తెలంగాణ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు థామస్ రెడ్డి తీర్మానాన్ని బలపరుస్తూ ఆర్టీసీలో ఎస్ డబ్ల్యు ఎఫ్ అంటే సిద్ధాంతం,నిబద్ధత కలిగిన సంఘం అన్నారు.కార్మిక వర్గానికి నిత్యం అండగా ఉంటూ సమస్యలపై స్పందించే సంఘం అని కార్మిక వర్గాన్ని చైతన్యపరిచే సంఘం అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఏ రవాణా విధానం ప్రవేశపెట్టినా అది తెలంగాణలో అమలవుతుందని తెలంగాణ ఆర్టీసీ కార్మిక వర్గం ఇబ్బందికర పరిస్థితుల్లో ఉందని విశాల ఐక్యతతో ఉమ్మడి ఎజెండాతో మనందరం ఐక్యంగా ముందడుగు వేద్దామన్నారు.స్టాప్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బత్తినేని హనుమంతరావు తీర్మానాన్ని బలపరుస్తూ ఆర్టీసీ కార్మికులకు నిత్య చైతన్య అందించే పోరాటాల సంఘం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర 4వ మహాసభలు ఖమ్మంలో జరగటం సంతోషకరమని మహాసభలు జయప్రదం కావాలని దేశవ్యాప్తంగా జరిగే జాతీయ సార్వత్రిక సమ్మెలో సంపూర్ణంగా పాల్గొంటామని తెలిపారు.ఆహ్వాన సంఘం తరపున గుండు మాధవ రావు వందన సమర్పణతో ముగిసిన ఈ కార్యక్రమంలో ఆహ్వాన సంఘం అధ్యక్షులు,సిఐటియు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణం వెంకటేశ్వరరావు,ఏఐఆర్ టిడబ్ల్యుఎఫ్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి పి శ్రీకాంత్,ఏపీ ఎస్ డబ్ల్యు ఎఫ్ అధ్యక్షులు సిహెచ్. సుందరయ్య ఎస్ డబ్ల్యు ఎఫ్ పూర్వ అధ్యక్షులు ఎం ఎన్ రెడ్డి,పూర్వ కార్యదర్శులు వి.రాములు,ఎంవీఎస్ఎస్ నారాయణ,ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు,జిల్లా పద్మావతి,ప్రచార కార్యదర్శి పి.రవీందర్ రెడ్డి,నాయకులు బిక్షపతి గౌడ్, బత్తుల సుధాకర్,ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి పిట్టల సుధాకర్,ఏ ఐ ఆర్ టి డబ్ల్యు ఎఫ్ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వై.విక్రం,ప్రధాన కార్యదర్శి జిల్లా ఉపేందర్,ఆహ్వాన సంఘం కోశాధికారి గుగ్గిళ్ళ రోశయ్య, నాయకులు పగిళ్లపల్లి నరసింహారావు, వి.సురేష్,తోకల బాబు, రామకృష్ణ (ఆర్కేనాయుడు) సైదమ్మ,పర్వీనా, రమా ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# యోగా గురువులు లక్ష్మణరావు, ఉష దంపతుల సేవలు అమోఘం

- ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్యారాణి

**సత్తుపల్లి జూన్21(ప్రజా జ్యోతి)**యోగా శిక్షణా గురువులు దండ లక్ష్మణరావు, ఉష దంపతుల సేవలు అమోఘం అని ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్యారాణి అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవ సందర్భంగా సత్తుపల్లి పెట్టణంలోని కాకర్లపల్లి రోడ్ వెంకటేశ్వర రెసిడెన్సి బహుళ అంతస్తుల భవనంలో అంతర్జాతీయ యోగా డే నిర్వహించిన అనంతరం సంధ్యారాణి మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులుగా విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దతూ, సమాజ సేవ చేయాలనే లక్ష్యంతో లక్ష్మణరావు, ఉష దంపతులు ఖమ్మంలోని వారి స్వగృహంలో ఉచిత యోగా శిక్షణ ప్రారంభించారన్నారు. దూర ప్రాంతాల్లో నివాసముంటున్న బంధువులు, స్నేహితులకు యోగా శిక్షణ అందించాలని గ్రూపును ఏర్పాటు చేసి, ఆన్లైన్లో 100 మంది సభ్యులు ప్రత్యక్షంగా వీక్షించే విధంగా యోగా క్లాస్ లు నిర్వహిస్తున్నరన్నారు. ఇంటి ఆవరణలో మేడ పైన



ప్రత్యక్షంగా, ఆన్లైన్లో మరి కొంతమంది సుమారు 200 మంది ప్రతిరోజు యోగాలో గురువులు ఇచ్చే సలహాలు సూచనలతో పాల్గొంటున్నారన్నారు. ప్రతిరోజు యోగా శిక్షణతో తీసుకోవలసిన ఆహారం, జాగ్రత్తలు తెలియజేస్తారన్నారు. విటమిన్ లోపాలు, హార్మోన్స్ తేడా వలన కలిగే ఇబ్బందులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పిస్తున్నారన్నారు . ఈ కార్యక్రమంలో అన్నమల్ల రాజ్యలక్ష్మి,రాణి, సాయి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా యోగా దినోత్సవం



**బోనకల్,జూన్ 21,(ప్రజాజ్యోతి):** యోగ డే సందర్భంగా 21 జూన్ 2025 శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ అనుముల మోహన్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా యోగ ట్రైనర్ ఆత్మకూరి నాగేశ్వరావు యోగా వల్ల కలిగే ప్రయోజనాలు విద్యార్థులకు ఏ విధంగా జ్ఞాపకశక్తిని పెంచుకోవచ్చు, ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవచ్చు, యువకులు తమ శక్తిసామర్థ్యాలను ఎలా పెంచుకోవాలో,యూత్ అంతా యోగ, మెడిటేషన్ చేయాలని తెలియజేశారు.తదనంతరం యోగాసనాలు విద్యార్థులతో వేయించడం జరిగింది.సిబ్బంది నిత్య జీవితంలో యోగా యొక్క ప్రాముఖ్యతను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. తదనంతరం అధ్యాపకులు ట్రైనర్ నాగేశ్వర్ రావుని సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ ఉన్నం రామకృష్ణ అధ్యాపకులు రాజేంద్ర కుమార్, క్ష్మీకాంతం, పద్మావతి,రమేష్,రాజేంద్ర,తిరుపతిరావు, ప్రేమ్ కుమార్ రెడ్డి,ఈ కార్యక్రమంలో ఆత్మకూరి నాగేశ్వరరావు యోగా ట్రైనర్ పాల్గొని యోగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరిస్తూ విద్యార్థిని విద్యార్థులతో యోగా ఆసనాలు ప్రాక్టీస్ చేయించినారు ఇంకా ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి రామకృష్ణ ,ఏ రాజేంద్ర కుమార్,పి.లక్ష్మీకాంతం. డి .పద్మావతి ఎం.రమేష్ ,ఎస్. రాజేంద్ర ఏ. తిరుపతిరావు,జీ.ప్రియాకుమార్ రెడ్డి, ఆఫీసు సిబ్బంది ఎస్.కె మదర్ సాహెబ్ వై .జస్వంత్ ఈ.బుజ్జి ,వై.అరుణ కుమారి,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హస్పిటల్ ను తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్



**నేలకొండపల్లి, జూన్ 21 ప్రజా జ్యోతి:** స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మరియు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ప్రభుత్వ హస్పిటల్ ను పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఎల్.రమేష్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు అవసరమైన పరికరాల గురించి ఆరా తీశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ. ప్రభుత్వ హాస్పిటల్ వైద్యాధికారి డాక్టర్.మంగ్ల తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శర వేగంగా పూర్తి చేసుకోవాలి

- భూక్య సీతా నాయక్



**నేలకొండపల్లి, జూన్ 21 ప్రజా జ్యోతి:** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా పూర్తి చేసుకోవాలి భూక్యసీతా సూచించారు. మండలం లోని మంగా పురం తండా లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాతనే పేదోడి సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి చోరవ తో అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఇళ్ల ను మంజూరు చేస్తారని తెలిపారు. పదేళ్లలో ఒక్క ఇల్లు కూడ ఇవ్వలేని బీఆర్ఎస్ నాయ కులకు మాట్లాడే అర్హత లేదని అన్నారు. రాష్ట్రం ను అప్పుల పాలు చేసి వెళ్లితే... ఏడాదిలోనే ప్రగతి చేసి చూపించామని పేర్కొన్నారు. రైతుబంధు సకాలంలో వేసి రైతు కళ్ళలో ఆనందం చూస్తున్నామని అన్నారు.ఇచ్చిన ప్రతీ హమీని అమలు చేసి తీరుతామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం నిరంతరం జరిగే ప్రక్రియ అన్నారు. అర్హత ఉన్న ప్రతీ పేదోడికి ఇంటి ని మంజూరు చేస్తార ని అన్నారు. మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిత్యం నియోజకవర్గం లో పర్యటిస్తూ అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నారని ఆయన చెప్పారు.ఈకార్యక్రమంలో గ్రామ కార్యదర్శి,రాధాకృష్ణ,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు.సీతయ్య నాయక్, రాధాకృష్ణమూర్తి, దిరావత్ బాలాజీ, చిన్న నాయక్, తేజావత్ కోటేశ్వరావు, రాజేంద్రప్రసాద్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

- అంతర్జాతీయ యోగా దినోత్సవం పాల్గొన్న వైద్యులు




**బోనకల్,జూన్ 21, (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో శనివారం యోగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా యోగ ఇన్సక్టర్లు భాను మాట్లాడుతూ జీవితంలోని అన్ని అంశాల మధ్య సమతుల్యతను సాధిం చడమే కాకుండా ఆరోగ్యం శ్రేయస్సుకు యోగా ఒక సమగ్ర విధానాన్ని అందిస్తుందన్నారు,యోగా సాధన వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు, యోగా మన ప్రాచీన సంప్రదాయం నుండి వచ్చిన ఒక అమూల్యమైన బహుమతి, యోగా మనసు, శరీరం, ఆలోచన, క్రియల ఐక్యతను సూచిస్తుంది. ఇది మన ఆరోగ్యం, శ్రేయస్సుకు విలువైన సంపూర్ణ విధానం యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాదు ఇది మీతో, ప్రపంచంతో ప్రకృతితో ఏకత్వం అనే భావనను కనుగొనే మార్గం అని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వేముల స్రవంతి,పిపద్మావతి, రాదలత హెల్త్ సూపర్వైజర్ దానయ్య,ఎస్డి అలీ మియా,ఎంఎంఓ ఇన్స్పెక్టర్లు భవానికి,ఫార్మసిస్ట్ పద్మావతి ,ఏఎన్ఎం లు,108 సిబ్బంది,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## షైన్ హై స్కూల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవ సందడి షురూ

**బోనకల్,జూన్ 21,(ప్రజాజ్యోతి ):** ప్రపంచ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శనివారం షైన్ హై స్కూల్లో యోగాసనాలతో జోష్ నిండింది.పాఠశాల చిన్నారులు పలు రకాల యోగాసనాలు చేస్తూ అందరిని అబ్బురపరిచారు.ఉచ్వాస నిస్వాసలతో ప్రాణాయామం ముద్రలు,ధ్యానం నిర్వహించిన చిన్నారులు పాఠశాల ఆవరణంలో ఉత్సాహంగా గడిపారు.యోగా దినోత్సవం ప్రాముఖ్యతను వివరిస్తూ పాఠశాల కరస్పాండెంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ విశ్వం అంతటికి మన దేశం అందించిన గొప్ప బహుమానం యోగా అని తెలిపారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు.యోగాసనాలతో శారీరక దృఢత్వం, ప్రాణాయామం,ధ్యానంతో మానసిక ఉత్సాహం పెరిగి నిత్యం ఆరోగ్యాన్ని కలిగి ఉంటామని తెలియజేశారు. తమ పాఠశాల చిన్నారులు ఆనందోత్సవాలతో యోగాసనాలు చేయడం వారికి యోగ పట్ల ఉన్న ఉత్సాహాన్ని తెలియజేస్తున్నదని తెలిపారు.ప్రపంచంలో 200 దేశాలలో యోగా దినోత్సవం నిర్వహించడం ద్వారా మన దేశ ఖ్యాతి ఇనుమడింపచేసిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా, పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## యోగా ద్వారా మానవుని యొక్క మానసిక శరీరం వికాసం

- త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ యోగ శిక్షకులు మరియు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యురాలు మమత, విద్యార్థినీ,విద్యార్థులు,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరి చేత సూర్య నమస్కారాలు ప్రాణాయామం వివిధ రకాల ఆసనాలు, ధ్యానం సాధన చేయించారు. గత వారం రోజులుగా ప్రైమరీ, హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు యోగా ట్రైనర్ ఆధ్వర్యంలో యోగాసనాలు నేర్పించారు.ఈ రోజు ముగింపు కార్యక్రమం లో యోగా వలన మానవ మేదస్సు శారీరక, మానసిక దృఢత్వం కలిగి మానవుడు ఉన్నతంగా ఎదుగుతాడు.మానవ జీవితంలో యోగ యొక్క ప్రాముఖ్యత ఎలాంటిది యోగా ద్వారా మానవుని యొక్క మానసిక శారీరక వికాసం ఎలా జరుగుతుంది అనే అంశాలను త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థు లకు మధ్య ఆసనాలలో పోటీలు నిర్వహించారు పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భారతీయ యోగ శాస్త్రం ప్రపంచానికి జీవన మార్గాన్ని నిర్దేశించిందని అన్నారు. కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల వైస్ ప్రిన్సిపల్స్ స్వప్న , ముస్తఫా,క్యాంపస్ ఇన్చార్జి ఛార్లెస్ , సందీప్ పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఐక్యతా దివస్ గా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు

- తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** : స్థానిక తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఐక్యతా దివస్ ను ఘనంగా జరుపుకున్నారు . తెలంగాణ ఉద్యమకారులంతా ఏకతాటి మీదకు వచ్చి అమరవీరుల స్థూపం వద్ద జయశంకర్ సార్ ఫోటోకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు . తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు పాల్గొని మాట్లాడారు . తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర మరువలేనిదని , ఐదు దశాబ్దాల పోరాటానికి మార్గదర్శకుడిగా నిలిచారని , తెలంగాణ కు మార్గదర్శకుడు జయశంకర్ అని పేర్కొన్నారు . ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇస్తానన్న హామీలు 250 గజాల ఇంటి స్థలం , ఇంటి నిర్మాణం కోసం పది లక్షల రూపాయలు , ప్రతి ఉద్యమకారులకు పింఛన్లు ఇవ్వాలని అలాగే ఉద్యమకారులు గుర్తింపు కార్డు , ఉచిత బస్సు సౌకర్యం , సంక్షేమ పథకాల్లో వాటా , ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో గోపగాని శంకర్ రావు , పగడాల నరేందర్ , గుంతేటి వీరభద్రం , లింగన బోయిన సతీష్ , నందిగామ జానీ , పెళ్ళూరి విజయకుమార్ , రెడ్డి బోయిన వరలక్ష్మి , జడల వెంకటేశ్వర్లు , సర్దార్ హుస్సేన్ , బురాన్ , ఆసిఫ్ , రవిచంద్ర చౌహాన్ , బాలిని భాస్కర్ రెడ్డి , కామన అనంతలక్ష్మి , అల్లిక సంతోష్ , ధనలక్ష్మి , యాక లక్ష్మి , మట్టే గురుమూర్తి , షేక్ నాగుల్ మీరా , బట్టు రాజేందర్ నాయక్ , మేరీ , పద్మ , భూక్యా శ్రీనివాస్ నాయక్ , బచ్చల పద్మాచారి , ప్రసాద్ , డేవిడ్ , దూపెల్లి శ్రీనివాస్ , వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## లో వోల్టేజ్ విద్యుత్ సమస్యను పరిష్కరించిన అధికారులు

- హర్షం వ్యక్తం చేసిన గ్రామస్థులు



**బోనకల్,జూన్ 21,(ప్రజాజ్యోతి):**మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో ప్రస్తుతం ఉన్న ట్రాన్స్ఫారంపై అధికలోడు ఉన్నందువలన నిత్యం వస్తున్న హెచ్ తగ్గులను రూపుమాపే విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖ వారి దృష్టికి తీసుకెళ్లగా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి హెచ్చుతగ్గులు వచ్చే వినియోగదారులకు నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేసి వారి యొక్క సమస్యను పరిష్కరించిన క్రమంలో భాగంగా ఓసి కాలనీలో మెయిన్ రోడ్ సింగల్ ఫేస్ 25 కెవి నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్నువైరా డివిజన్ డిఈ.బండి శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో ఈప్రాంత వాసులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు విద్యుత్ శాఖ పని చేస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైరా సబ్ డివిజన్ ఏడిఈ కిరణ్ కుమార్, బోన కల్ ఏఈ మనోహర్ లైన్ఇన్స్పెక్టర్,నరసింహారెడ్డి ఇతర విద్యుత్ శాఖ సిబ్బం దితో పాటు గ్రామ పెద్దలు,కాలనీ వాసులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## అర్హులైన వారికి అందని ద్రాక్షాల ఇందిరమ్మ ఇండ్లు

- ఇష్టారాజ్యంగా ఇందిరమ్మ కమిటీల పనితీరు
- రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందించి సత్వరం న్యాయం జరిపించాలి
- రీ సర్వే నిర్వహించాలి, అర్హులకు ఇల్లు మంజూరు చేయాలని ఎంపీడీవో సిలార్ సాహెబ్ కు వినతి



**తిరుమలాయపాలెం, జూన్ 21, ప్రజా జ్యోతి :**తిరుమలాయపాలెం మండలం పరిధిలోని బీరోలు, పిండిప్రోలు పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అవకతవకలు జరిగాయని అర్హత కలిగిన వారికి అందని ద్రాక్షాల ఇందిరమ్మ ఇల్లు, ఇష్టారాజ్యంగా ఇందిరమ్మ కమిటీల పనితీరు, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు అందడం లేదని నిరుపేదల ఆక్రందన వివరాల్లోకి వెళితే బీరోలు గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కుమ్మక్కై భూములు ఉన్నవారికి, అర్హత లేని వారికి ఇష్టారాజ్యంగా ఇందిరమ్మ ఇల్లు కేటాయించారని శనివారం ఎంపీడీవో సిలార్ సాహెబ్ కు వినతి పత్రం అందజేసిన బీరోలు గ్రామ నిరుపేద 18 మంది కుటుంబాలు, గ్రామ ప్రజలు. అదేవిధంగా పిండిప్రోలు గ్రామంలోనూ అర్హులైన వారికి ఇండ్లు ఇవ్వకుండా అర్హత లేని వారికి ఎందుకు కేటాయించారు భూములు ఉన్నవారికి, ఇండ్లున్న వారికి, టాటా బులోరాలు ఉన్నవారికి ఇల్లు కేటాయించారు తప్ప నిరుపేదలకు మొండి చేయి చూపించారని అంటూ వ్యతిరేక గానాలు వినిపిస్తున్నాయి. కనీసం గృహాలు లేని నిరుపేదలు ఏగూరి లక్ష్మి, పప్పుల చిట్టెమ్మ, పూజ మాణిక్యం ఆవేదన చెందుతూ పేదల ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అన్నమాట నెరవేరుస్తూ రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందించి తిరిగి రీ సర్వే నిర్వహించి అర్హులందరికీ తక్షణ న్యాయం జరిపించాలని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో బీరోలు గ్రామం ఇందిరమ్మ ఇండ్ల ఆశావాహులు కన్నకంటి ఎల్లమ్మ, లింగమల్ల శంతన్, దాసు భవాని, గోపోజు భవాని, గుమ్మడి విజేత తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరస్తుడును అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

స్థానిక ఆన్లైన్ లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 1.62 కోట్ల రూపాయలు మోసం చేసిన కేసులో ఒకరిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు నాగర్ కర్నూల్ లో అరెస్టు చేసినట్లు ఖమ్మం సి.పి. సునిల్ దత్ గారు తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లాలోని బోనకల్ మండలానికి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ కి ఫోన్ చేసి ఆన్లైన్ లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్ మరియు ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 1.62 కోట్ల రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో కొంత డబ్బు అకౌంటికి వెళ్ళిన నేరస్థుడు అయిన నేనవత్ అఖిల్, 23 సం. ని గుర్తించి నాగర్ కర్నూల్ జిల్లాలో అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఇదే కేసులో గతంలోను నలుగురు నేరస్థులను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైం డి.ఎస్పీ సిహెచ్ .ఆర్.వి ఫణిందర్ ని, ఎస్సై లు రంజిత్ కుమార్, విజయ్ కుమార్ మరియు సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం సి.పి గారు అభినందించారు.



## పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఒత్తిడిని దూరం చేసి మానసికానందాన్ని, శారీరకంగా దృఢంగా మార్చే దివ్యఔషధమే యోగా అని అడిషనల్ డీసీపీ లా& ఆర్డర్ ప్రసాద్ రావు అన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కారించుకొని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పర్యవేక్షణలో ఖమ్మం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో యోగా కార్యక్రమం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ ..యో గా అనేది భారతదేశంలో ఉద్భవించిన పురాతన భౌతిక, మానసిక మరియు ఆధ్యాత్మిక అభ్యాసమని అన్నారు. యోగ అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదని, శ్వాస వ్యాయామాలతో కూడుకుని, మనుషులలో ఉన్నటువంటి ఒత్తిడిని, ఆందోళ నను తగ్గించి, నిరాశ, నిస్పృహల నుండి బయటకు తీసుకురావడానికి ఉపయోగపడుతుందని అన్నారు. వీటిపై అవగాహన పెంచుకోవడం కోసమే ప్రతి ఒక్కరూ ప్రపంచ యోగా దినోత్సవం జరుపుకోవాలని అన్నారు.అడిషనల్ డిసిపి (ఏఆర్)కుమారస్వామి, ఏసిపి (ఏఆర్) సుశీల్ కుమార్, నరసయ్య,ఆర్ ఐ లు కామరాజు, శ్రీశైలం, నాగుల్ మీరా, సిఐలు మోహన్ బాబు, స్వామి, శ్రీహరి, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## ఆయుష్ డిపార్ట్మెంట్ యోగ ఇన్స్పెక్టర్ రామకృష్ణ ఆద్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం




**పెనుబల్లి, జూన్ 21 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండలం విఎం బంజర గ్రామంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని పెనుబల్లి ఆయుష్ డిపా ర్ట్మెంట్ వారు విఎం బంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వారు, పెనుబల్లి సి.హె చ్. సి హాస్పిటల్ సిబ్బంది, లంకాసాగర్ పి.హెచ్. సి హాస్పిటల్ సిబ్బంది ఆధ్వ ర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి సప్తపది ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించి యోగా కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయుష్ డిపార్ట్మెంట్ యోగ ఇన్స్పెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ యోగా అనేది ప్రతి మనిషికి నిత్యజీవితంలో ఒక భాగం కావాలని, నిత్యం యోగా సాధన చేసిన వ్యక్తి ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపగలరని వారి మాటల్లో చెప్పడం జరిగినది. ఆయుష్ డాక్టర్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ప్రతి వక్కరు ఆయుష్ యోగ హాల్ కి వచ్చి నిత్యం యోగ సాధన చేయమని కోరడం జరిగింది. ఈ అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెనుబల్లి సి. హెచ్ సి హాస్పిటల్ సిబ్బంది, లంకాసాగర్ పి. హెచ్. సి సిబ్బంది అందరూ కలసి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, ఎస్ ఐ కే వెంకటేష్, సి హెచ్ సి సూపెరండెంట్ కిరణ్, స్రవంతి, లంకాసాగర్ పి. హెచ్.సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్, లేడీ యోగ ఇన్స్ట్రక్టర్ శిరీష, అఖిల, ఆయుర్వేద సిబ్బంది నారాణమ్మ, రమ్య, హెల్త్ సూపెవైజర్స్, అశవర్కర్స్, రిటైర్డ్ ఉద్యోగులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారాన్ని తెచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్

- నన్నూరి నర్సిరెడ్డి
- ఎన్టిఆర్ఆశయాలను సాధిద్దాం:బక్కని నరసింహులు
- రాయనపేటలో ఘనంగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ



**బోనకల్,జూన్ 21,(ప్రజాజ్యోతి):**తెలుగుజాతి ఉన్నంతవరకు తెలుగువారి గుండెల్లో నందమూరి తారక రామారావు చిరస్థాయిగా నిలుస్తారని తెలుగు దేశం అధికార ప్రతినిధి నన్నూరు నర్సిరెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని రాయనపేట గ్రామంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో, ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని టిటిడి మెంబర్, తెలుగుదేశం జాతీయ ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బక్కని నరసింహులు తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్లమెంటరీ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించి బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ప్రవేశం కల్పించడంతోపాటు ఎన్నో సంస్కరణలతో పరిపాలన కొనసాగించి తెలుగువారి ఖ్యాతిని ప్రపంచ నలుమూలల కీర్తింప చేసిన మహానుభావుడని కొనియాడారు.ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించాలని, ఊరూరా ఎన్టీఆర్ విగ్రహాలను ప్రతిష్టించాలని,అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్టీఆర్ కు పద్మశ్రీ అవార్డును ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షుడు రావూట్ల సత్యనారాయణ,వివిధ హోదాల్లో ఉన్న జిల్లా,మండల నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## జూలై 8న అరుణాచలం కు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్

**సత్తుపల్లి జూన్21(ప్రజా జ్యోతి)**అరుణాచల పుణ్యక్షేత్ర దర్శిని పేరుతో జూలై 8 సాయంత్రం 7 గంటలకు సత్తుపల్లి డిపో నుండి అరుణాచలం సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి తెలిపారు. శనివారం డిపో మేనేజర్ కార్యాలయం నందు కరపత్రాలను విడుదల చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ అరుణాచలం కు జూలై 7న సాయంత్రం 7 గంటలకు సత్తుపల్లి డిపో నుండి సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరి మార్గమధ్యంలో కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ దర్శనానంతరం 10వ తేదీ పౌర్ణమి రోజు అరుణాచలం చేరుకుని గిరి ప్రదక్షిణ అనంతరం సత్తుపల్లి బస్సు బయలుదేరుతుంది అని ఆమె తెలిపారు. ఇందుకుగాను పెద్దలకు చార్జీ 5000 రూపాయలు, పిల్లలకు చార్జీ 2510 రూపాయలుగా నిర్ణయించినట్లు ఆమె తెలిపారు. ఆన్లైన్ రిజర్వేషన్ కొరకు టిజిఎస్ఆర్టిసిబస్. ఇన్ లో లాగిన్ అయి 99599 సర్వీస్ నెంబర్ తో రిజర్వేషన్ చేసుకోవచ్చు అని అన్నారు. ఇతర ఖర్చులు అన్నీ భక్తులే భరించాలి అని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. మరిన్ని వివరాలకు 9866619189, 9542698518 సంప్రదించాలి అని కోరారు. భక్తులందరూ ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.